

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 131 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 08, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# పాస్టర్ హత్యను.. పక్కదారి పట్టిస్తున్నారు



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మిస్టరీ హత్యను చేదిస్తామంటూనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు. ప్రభుత్వం తరపున హెూం శాఖ మంత్రి పాస్టర్ హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరిగిస్తున్నామని పాస్టర్ల సంఘాలకు హామీ ఇచ్చినప్పటికీ విచారణ అధికారుల నిర్లక్ష్యం దినదినానికి పెరిగిపోతుందన్నారు. శాంతియుత ర్యాలీలు, రక్షణ పోరాటాలు కొనసాగిస్తున్న క్రైస్తవులను, పాస్టర్లను ఒక్కొక్కరిగా అణచివేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ అణచివేత ధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు. క్రైస్తవులను మాట మాత్రం మాట్లాడనివ్వకుండా కట్టడి చేయగలుగుతున్నామని ఇటు ప్రభుత్వ పెద్దలు అటు విచారణ అధికారులు ప్రదర్శిస్తున్న తీరు ఎవరు మేలు కొరకో తెలియడం లేదన్నారు. ప్రపంచ చరిత్రలో,దేశ చరిత్రలో ఒక పాస్టర్ హత్యపై గూగుల్

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





అణిచివేత వేగం ఆత్రుత పెడుతుంది

హత్య కోణంపై కుట్రలు చేస్తున్నారు

మేధావులారా పసిగట్టండి సమాజాన్ని మేల్కొల్పండి

పాస్టర్లను చంపడమే దుర్మార్గుల లక్ష్యమైతే ప్రభుత్వాలు ఉండేందుకు

ఇప్పటికీ నేరుగా స్పందించని ప్రభుత్వ ముఖ్య నాయకులు

క్రైస్తవులు చైతన్యం అంటూనే గజగజ వణుకుతున్నారు

బయటకు రావాలంటేనే భయపడుతూ శాంతియుతంగా ప్రశ్నిస్తున్నారు

ప్రభుత్వమే అణిచివేత దాడులను కొనసాగిస్తుందా !

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై పతాక స్థాయికి చేరుతున్న అసమ్మతి సెగలు

డాక్టర్ బరిగెల శివ

## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 7(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.



## గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు

చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల

అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం



5



## హెచ్‌సీయూ రగడ ముగిసినట్లేనా !

విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేసిన ప్రభుత్వం

విద్యార్థులను రెచ్చగొడుతున్న నాయకులు ఉద్యమాలు చేసేదేన్నడు

హెచ్‌సియూ భూమిని స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వ స్పష్టత లోపించింది

పర్యావరణ పరిరక్షణా ప్రభుత్వంపై కక్షణా

ఉద్యమాలు చేయాల్సింది విద్యార్థులా...నాయకులా

రాష్ట్ర పాలనపై రంకెలేస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

2

## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి

టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

5



## యువతిపై అత్యాచారయత్నం

ప్రతిఘటించి తప్పించుకున్న యువతి

**హైదరాబాద్, ఏప్రిల్7(జై భీమ్ న్యూస్):**

నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.




జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# పాస్టర్ హత్యను పక్కదారి పట్టిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

పరిశీలన అత్యధికంగా జరుగుతుందని దానివల్ల కోట్ల మంది ప్రజలకు పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవిత విధానం తెలుసుకోవడంలో పరోక్షపు పరిచర్య పొందుతున్నారన్నారు. ఇతర సామాజిక వర్గానికి చెందిన వాళ్లు సోషల్ మీడియాలో బండ బూతులు తిడుతుంటే ప్రభుత్వం కండ్లు మూసుకొని పాలిస్తుందంటూ హెచ్చరించారు. కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసే క్రమంలో ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దలు, విచారణ అధికారులు కేసును తప్పుదోవ పట్టించడమే కాకుండా కాలయాపన చేస్తూ ముందస్తుగా సిద్ధపరచుకున్న స్క్రిప్ట్ ఆధారంగా ఎలాగైనా సాధారణ మరణంగా ధ్రువీకరించుటకు తెగ ఆరాటపడుతున్నారన్నారు. మనస్సాక్షిని చంపుకొని నిజాన్ని అబద్ధం చేయడం కోసం, అదే తరుణంలో అబద్ధాన్ని నిజం చేయడం కోసం ఊహించని విధంగా తిప్పల పడుతున్నారన్నారు. కేసును వేగవంతం చేయాలంటే కేవలం పోలీస్ ఉన్నతాధికారి ఐజి అశోక్ కుమార్ వల్ల మాత్రమే సాధ్యమవుతుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబ సభ్యులు, క్రైస్తవ సమాజం ఇప్పటికీ కేసు విచారణపై నమ్మకం ఉందంటూ బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తుండగా కుటుంబ సభ్యుల అమాయకత్వాన్ని, క్రైస్తవుల శాంతియుత నిరసనలను పరిగణలోకి తీసుకొని దానికి పరోక్ష కోణంలో సోషల్ మీడియాలో కుటుంబ సభ్యులపై, క్రైస్తవ సమాజంపై, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై దారుణాతి దారుణంగా రెచ్చిపోతూ రంకెలేస్తున్న వ్యక్తులను ఎవరు రెచ్చగొడుతున్నారో ఇప్పటికి తెలియడం లేదన్నారు. వాళ్లపై కనీసం నామమాత్రపు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ప్రభుత్వమే వాళ్ళని రెచ్చగొడుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వమే పాస్టర్ కుటుంబానికి తగిన న్యాయం జరిగే విధంగా యావత్ క్రైస్తవ సమాజానికి రక్షణగా నిలబడే విధంగా ఇప్పటికైనా జరిగిన సంఘటనపై నిష్పక్షపాతమైన విచారణను కొనసాగిస్తూ వేగవంతం చేసి త్వరితగతిన ఆధారాలను సమాజం దృష్టికి తీసుకురావాలని కోరారు. పాస్టర్ మృతి పట్ల ఉద్దేశపూర్వకంగా సృష్టించబడుతున్న వీడియోలలో సాయంత్రం నాలుగు నుండి తొమ్మిది గంటల వ్యవధిలో జరిగిన సంఘటనలు సమాజానికి తెలపాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల శరీరం పైనున్న బలమైన గాయాలు హత్యకు కారణాలు అన్నారు. బుల్లెట్ వాహనానికి హిట్ అండ్ రన్ జరగలేదన్న సంగతిని అందరు పసిగట్టాలన్నారు. లేని పోనీ వదంతులను సృష్టించి కేసు విచారణ పక్కాదారీ పట్టించడం ఎవరికి మంచిది కాదన్నారు. ప్రజల విశ్వాసాన్ని బలపరచాలంటే నిజాయితీని వెలుగులోనికి తీసుకురావాలన్నారు. మూర?ంగా ప్రదర్శిస్తున్న కొంతమంది అల్లరిమూకులను తక్షణమే కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోలీస్ అధికారుల విచారణకు తీవ్రస్థాయిలో అడ్డంకులు ,ఆటంకాలు సృష్టిస్తున్నది సోషల్ మీడియాలో వక్రబుద్ధితో చెడ్డ మాటలు పలుకుతూ విష ప్రచారాలు కొనసాగిస్తున్న వ్యక్తులేనన్నారు. సోషల్ మీడియాలో నేరుగా క్రైస్తవులను చంపుతామని బహిరంగంగా హెచ్చరిస్తుంటే ప్రభుత్వానికి విచారణ అధికారులకు ఎందుకు కనిపించడం లేదంటూ మండిపడ్డారు. ఆలస్యం చేయడం వల్ల కేసు ఆనవాళ్లను చెదరగొడుదాం అనుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర గవర్నర్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేసును సుమోటోగా తీసుకొని యావత్ ప్రపంచ క్రైస్తవ సమాజానికి నమ్మకం కలిగించే విధంగా కేసు విచారణ కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తట్టుకోలేక కేసు విచారణ అధోగతిగా, అయోమయంగా కొనసాగుతుందన్నారు. ఇటు ప్రభుత్వానిది అటు విచారణ అధికారులది ఆడిందే ఆట పాడిందే పాట అనట్లుగా ఏం చేసినా అడిగే నాధుడు లేడనే విధంగా విచారణ సాగుతుండడం తీవ్రంగా తప్పుపట్టారు. అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారిన మహాసేన అనే పేరు చెప్పుకునే మేధావి వర్గం పెద్ద మనుషులు ఇంకెంతకాలం కుట్రలు పన్నుతారో చూడాలన్నారు. కేసు విచారణను ఒక్కసారి ప్రశ్నించింది లేదు గాని క్రైస్తవ సమాజాన్ని, ఇరు రాష్ట్రాలను మాత్రం వక్రబుద్ధికోనంతో వ్యతిరేకిస్తూ మీడియా ప్రతినిధీనంటూ తప్పుదోవ పట్టించడం ఎంతటి మోసం అన్నారు. క్రైస్తవ సమాజం మేల్కొని బయటకు రాకుంటే రానున్న కాలంలో విపరీతమైన దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుకు చేశారు. మొన్న ప్రవీణ్ పగడాల హత్య నేడు పాస్టర్ అజయ్ బాబు అక్రమ అరెస్టు ముందు... ముందు జరగబోయే అణిచిచివేత ప్రమాదాలకు సూచనలు అన్నారు. హైందవ మేధావులు పాస్టర్ ప్రవీణ్ పగడాల సంఘటనను అద్భుతమైన కోణంలో స్పందిస్తుండడం చూసి మొద్దు బారిన క్రైస్తవులు మేల్కోవాలన్నారు. మనకు మనమే సుప్రీంలా తయారై ఎదురుదాడులను ఎదుర్కోకపోతే ఉన్నత స్థాయిలో అణిచివేయబడుతామని గుర్తుకు చేశారు. ముస్లిం సోదరులు ముందుకొచ్చి పాస్టర్ హత్య పట్ల ప్రశ్నిస్తుండడం, స్పందిస్తుండడం నిరసన తెలుపుతూ ఉండడం ధర్నాలలో పాల్గొంటుండడం క్రైస్తవ సమాజం ఇంకా గమనించకపోతే గందరగోళానికి గురై గాబరపడాల్సిన పరిస్థితిలు ఏర్పడతాయన్నారు. పరిస్థితులకు అనుగుణంగా ప్రశ్నించడం మన హక్కుగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం కేవలం క్రైస్తవ సమాజం మీద మాత్రమే పగబట్టి అణచివేత చట్టాలను అమలుపరుస్తుండడం చూస్తుంటే తెలుగు ప్రజల సూటి ప్రశ్నగా కేసును విచారిస్తారా.... మూసివేస్తారా.... విచారణ అధికారులతో పాటు ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి ప్రతిభావంతమైన మేధావిని హతమార్చామని గంతులు వేస్తున్న ప్రతి ఒక్కరు మన కుటుంబాల్లో అలాంటి సన్నివేశం జరిగితే పరిస్థితి ఏంటో అర్థం చేసుకొని చిందులేయ్యాలన్నారు.ప్రజా విశ్వాసానికి భంగం కలిగించినట్లయితే ప్రజా వ్యతిరేకత తీవ్రస్థాయికి చేరుతుందని ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు.






# హెచ్‌సీయూ రగడ ముగిసినట్లేనా !

**విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేసిన ప్రభుత్వం**
**విద్యార్థులను రెచ్చగొడుతున్న నాయకులు ఉద్యమాలు చేసేదేన్నడు**
**హెచ్‌సియూ భూమిని స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వ స్పష్టత లోపించింది**
**పర్యావరణ పరిరక్షణా ప్రభుత్వంపై కక్షణా ఉద్యమాలు చేయాల్సింది విద్యార్థులా...నాయకులా**
**రాష్ట్ర పాలనపై రంకెలేస్తున్నారు**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద, (జై భీమ్ డెస్క్) :**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 1974లో నిర్మించబడి ఆక్ట్ 39 ఆఫ్ 1974 చట్టం ప్రకారం నిర్మాణం దాల్చిందని డాక్టర్ బరిగెల శివ తెలిపారు. యూనివర్సిటీ నిర్మించే క్రమంలో అప్పటి ప్రభుత్వం భూసేకరణను జిల్లా కలెక్టర్ ద్వారా నిర్వహింపజేసి రైతుల దగ్గర భూమి కొనుగోలు చేసిందన్నారు. మొదట 1800 ఎకరాలకు భూ సేకరణ చేసి దానిని నిర్మాణం చేపట్టే వరకు 2100 కు పెంచిందన్నారు. ప్రస్తుతము సుమారు 1600 విస్తీర్ణంతో విశ్వవిద్యాలయం ఉన్నట్లుగా అధికారులు అంచనాకు వివస్తున్నారు అన్నారు. అలాంటప్పుడు సుమారు 500 ఎకరాల భూమి ఏమైనట్లో స్పష్టత రావాల్సి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటిలలో గడిచిన 10 సంవత్సరాలుగా విపరీతమైన భూకబ్జాలు జరిగాయన్నారు. అందులో ప్రధానంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో కరుడుగట్టిన భూకబ్జాలు జరిగినప్పటికిని అధికారులు, ప్రభుత్వ నాయకులు అమ్ముడుపోయి భూములను కాపాడలేకపోయారన్నారు. ప్రధానంగా రెండు అంశాలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూ సేకరణను అడ్డుకున్నట్లుగా తెలుస్తుందన్నారు. మొదటిగా విశ్వవిద్యాలయ భూమిని రక్షించుకోవాలని పోరాడుతూ రెండవదిగా పర్యావరణాన్ని జంత సముదాయాన్ని రక్షించాలని విద్యార్థి లోకం పోరాటం కొనసాగించినట్లుగా తెలుస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు లెక్కకు ఊహించినన్ని చెట్లను నరికివేసినప్పుడు ఎవరు మాట్లాడలేదన్నారు. ప్రధాన రహదారులను తొలగించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు మేధావుల నోరు మూసి వేయబడిందన్నారు. టెక్స్టైల్ పార్క్ నిర్మాణం కోసం విశాలవంతమైన భూ సేకరణ జరిగినప్పుడు రోడ్లు చెట్లు పోలాలు ఎందుకు తొలగించబడ్డాయన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విషయానికి వస్తే గచ్చిబౌలి ప్రాంతంలోని సర్వే నెంబర్ 25 కంచే భూమి 400 ఎకరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కోసం భూమిని తీసుకొనుటకు ప్రయత్నం చేయగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఒక్కసారిగా అగ్రహావేషులై పోరాటాలు చేయడం ధర్నాలు చేయడం ప్రభుత్వ నిర్వహిస్తున్న పనులను అడ్డుకోవడం అన్నీ జరిగిపోగా ప్రభుత్వం విద్యార్థులపై కఠినంగా వ్యవహరించి లాఠీ చార్జీలు సైతం చేశారన్నారు. పోలీస్ బందోబస్తు నిర్వహణలో అభివృద్ధి పనులు చేపడుతుండగా అడ్డుపడుతున్న విద్యార్థులపై కేసులు నిర్వహించారన్నారు. ఇదంతా ఒకేత్తైతే విద్యార్థులను రెచ్చగొడుతూ ఉద్యమాలకు ఉసిగొలిపిన బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యక్ష ఉద్యమంలో ఎక్కడ కనిపించలేదన్నారు. అసలు పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రజా నాయకులు తీసుకోవాల్సి ఉండగా విద్యార్థులను రెచ్చగొట్టి దెబ్బల పాలు చేసి కేసులు నిర్వహించబడే విధంగా పురికొలోతున్నారన్నాయి. ఉన్నత అధికారులైన వీసీ, రిజిస్ట్రార్ ప్రభుత్వానితో ఉన్నత సమీక్ష నిర్వహించి జరగబోతున్న సంఘటన పట్ల నిష్పక్షపాతంగా సర్కులర్స్ తీయాల్సి ఉండగా అధికారులు పూర్తిగా విఫలమైనన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 12 మంది విద్యార్థులు బలిదానాలు చేసుకోగా ప్రాణా నష్టాలు జరిగిన కుటుంబాలు నేటికీ అల్లాడుతున్నాయన్నారు. నాయకుల స్థానంలో విద్యార్థులు ఉద్యమాలు చేయడం సరైనది కాదన్నారు. టిఆర్ఎస్ ప్రధాన నాయకులు బిజెపి ప్రధాన నాయకులు భూ సేకరణ స్థలానికి చేరుకొని నిరసనలు తెలుపుతూ ధర్నాలు చేయాల్సి ఉండేదన్నారు. ఇకపై ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు ప్రజా వ్యతిరేక విధానాలుగా భావించినట్లయితే నాయకులే స్వయంగా ముందుకు వచ్చి ఉద్యమాలు చేసి ప్రభుత్వాలతో పోరాడి ఉద్యమ స్ఫూర్తిని కాపాడాలన్నారు. నాయకులకు స్పష్టత లేదు అధికారులకు స్పష్టత లేదని తీవ్రంగా మండిపడ్డారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు జిల్లా కలెక్టర్ పరిధిలో ఉంటావన్న సంగతిని ఎవరు మర్చిపోతున్నారు. విశ్వవిద్యాలయం నిర్మాణం చేపట్టుటకు నాటి జిల్లా కలెక్టరే భూ సేకరణ చేసి ప్రభుత్వ ఆధీనంలో భూమిని పెట్టుకున్నదన్న సంగతిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టాలంటే భూమిని స్వాధీనం చేసుకునే క్రమంలో న్యాయబద్ధంగా తీసుకోవలసి ఉండేదన్నారు. సుప్రీం కోర్ట్ సుమోటో కేసు మధ్యంతర ఉత్తర్వులతో పనులు నిలిపివేయబడుగా కొంతమంది కుహన శక్తులు ప్రభుత్వంపై గెలిచామని విర్రవీగుతున్నారన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని ఎప్పటికైనా అభివృద్ధి పనుల కోసం తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందన్నారు. పడవబడ్డ భూమిలో అభివృద్ధి పనులు చేపడతామని ముందుకు వచ్చిన ప్రభుత్వం ముందస్తుగా విద్యార్థులను విజయవిద్యాల అధికారులను ప్రభుత్వ నాయకులతో విద్యాశాఖ కార్యదర్శితో చర్చ నిర్వహించి ఒప్పించాల్సి ఉండేదన్నారు. ప్రభుత్వ ఆధీనంలో గల భూమిని విశ్వవిద్యాలయ భూమిగా ఎప్పటికీ పరిగణించలేమన్నారు. ఆస్తులు మాత్రమే విశ్వవిద్యాల పరిధిలో ఉంటాయి గాని భూమి మాత్రం ముమ్మాటికి ప్రభుత్వ ఆధీనంలోనే జిల్లా కలెక్టర్ల స్వాధీనంలో ఉంటాయన్నారు. ఇప్పటివరకు జరిగిన కుట్రాలన్నిటిని మటుమాయం చేస్తూ కారణంగా సమస్య పట్ల శాశ్వత పరిష్కారం లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల తన ప్రేమను కనపరచిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేసులు ఎత్తివేయడం ప్రభుత్వం గొప్పతనమన్నారు. ఇకపై తెలంగాణ రాష్ట్రంలో ఏ ఉద్యమం జరిగినా మొట్టమొదటగా రోడ్లే కలిసింది ప్రజా నాయకులే గాని విద్యార్థులు కాదన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యపై మనసు కేంద్రీకరించి పరిశోధనలు పూర్తి చేసుకొని జీవిత లక్ష్యాలను నిలబెట్టుకోవడం కోసం కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. రాజకీయ నాయకులు ఖాళీగా కూర్చునే కన్నా ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొని ప్రభుత్వం తడాఖా చూడాలన్నారు.హెచ్ సీయూలో జరుగుతున్న గందరగోళానికి కారకులు ఎవరంటూ ప్రశ్నించారు. బొంకుడు మాటలతో బజారున పడుతున్నదేవరంటూ సూటిగా అడిగారు.కేంద్రం కుట్రలో భాగస్తులు ఏ పార్టీలకు చెందిన వారు అన్నారు.విద్యార్థులను రెచ్చగొడుతున్న రాజకీయ నాయకులు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనాలన్నారు.ఉద్యమాల పేరుతో అభివృద్ధికి అడ్డం పడొద్దన్నారు.పాలకుల పరిపాలన బాగాలేకుంటే ప్రత్యక్షంగా పోరాటాలకు దిగాల్సింది ప్రతిపక్షాలేగాని విద్యార్థులు మాత్రం ముమ్మాటికి కాదన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి ఉసిగొల్పుతుండడం గొప్పతనం అనుకోవద్దన్నారు.10 సంవత్సరాల పాలనలో రాష్ట్రానికి ఒరగపెట్టిందేమీ లేదు.రాష్ట్రాన్ని కాపాడుకుంటున్నది ప్రజలా!. ప్రభుత్వాలా!. ప్రతిపక్షాలా!. తేల్చుకోవాలన్నారు.నిజాయితీ కొరకు జరగాల్సిన పోరాటాలు అబద్దాల పక్కన అండగా నిలుస్తున్నాయనీ తీవ్రంగా హెచ్చరించారు.పోరాటాల చివరిస్థాయి కూడా స్వార్థ ప్రయోజనాల కొరకు వాడబడే స్థాయికిచేరాయన్నారు.చదువుకున్న మేధావులకు ల్యాండ్ ఆక్విజేషన్ ప్రాసెస్ తెలియట్లేదనీ విచక్షణ రహితంగా మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న రగడ పూర్తిగా సర్దుమనినట్టేనంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి తీసుకోబోయే చర్యలలో న్యాయబద్ధంగా కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించారు.

# కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా



**హైదరాబాద్, ఏప్రిల్7(జై భీమ్ న్యూస్):**

హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

# నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

**మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు**

**హైదరాబాద్, ఏప్రిల్7(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# ఆర్థికవృద్ధిరేటులో రెండోస్థానం

**అధికారులను అభినందించిన సిఎం బాబు**

**అమరావతి,ఏప్రిల్ 7(జై భీమ్ న్యూస్):**

ఆర్థిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో నిలవడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను, అధికారులను అభినందించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడినందుకు ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్థిక,ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులను సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్థిక శాఖా మంత్రి ముఖ్యమంత్రితో భేటీకి హాజరు కాలేకపోగా... తనను కలిసిన రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, పలువురు ఆర్థిక శాఖ, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు అందించారు.



# సంపాదకీయం

## ప్రజా సమస్యలను వెలికి తీసిన చైతన్యయాత్ర

విశాలమైన సముద్రతీర ప్రాంతం, అపారమైన ప్రకృతి వనరులు, పరిశ్రమలకు, వాణిజ్యానికి అన్నింటా అనువుగా ఉండే ప్రాంతం కాకినాడ జిల్లా. కాని ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాల పాలన సాగుతోంది. మార్చి 7 నుంచి రెండు రోజుల పాటు సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలే దీనికి నిదర్శనం. రాష్ట్రంలో మొట్టమొదటిగా సిపిఎం ప్రజాచైతన్య యాత్ర కాకినాడ జిల్లా నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటుగా రాష్ట్ర కేంద్రం నుంచి ఎం.హరిబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ సహా 20 మంది, జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు సైకిల్ యాత్రలో భాగంగా ఊరూరా తిరిగి సమస్యలను పరిశీలించారు. సుందరయ్య భవన్ నుంచి మొదలైన యాత్ర జగన్నాథపురం వంతెన మీదుగా తూరంగి డ్రైవర్స్ కాలనీకి చేరుకుంది. కాలనీవాసులు మంచినీటి సమస్యపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తమకు సరఫరా అయ్యే మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, నీటి సరఫరా అధ్వాన్నంగా ఉందని తెలిపారు. నెలకు రూ.1000 నుంచి రూ.1,200 మంచి నీటికే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. పగడాల పేట వద్ద మత్స్యకారులు యాత్ర బృందానికి తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. సముద్రంలో చమురు కార్యకలాపాల నేపథ్యంలో వేట తగ్గిపోయిందని, కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం రావట్లేదన్నారు. ఇతర మండలాల్లో మత్స్యకార కుటుంబాలకు ఇస్తున్న రీతిలో ఏడాదికి రూ.70 వేల నష్టపరిహారం ఇవ్వాలని, సర్వే చేసి మత్స్యకార కుటుంబాలను గుర్తించాలని కోరారు. కరప మండలం పగడాల పేట గ్రామానికి చెందిన మత్స్యకారులు, గ్రామ పెద్దలు, సొసైటీ నాయకులు యాత్ర బృందానికి వినతిపత్రం అందించారు. మార్కెట్లో వ్యాపారం చేసుకునే వారికి ఐస్ బాక్సుల కొనుగోలుకు రుణాలు వచ్చేలా చూడాలని కోరారు. అనంతరం యాత్ర గురజనాపల్లి సెంటర్ మీదుగా తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామానికి చేరుకుంది. ఇళ్ల స్థలాల సమస్యపై గ్రామస్తులు వినతిపత్రం అందించారు. తమకు ఉపాధి దొరకడం లేదని ఉపాధి పనులు పెంచాలని మహిళా కూలీలు కోరారు. అనంతరం చొల్లంగి పేటలోని నర్సరీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు తమకు పనులు సరిపోవడం లేదని, వ్యవసాయ పనులు కూడా లేవని తెలిపారు. కూలి పెంచాలని కోరారు. యుపిఎ ప్రభుత్వంలో సిపిఎం భాగస్వామిగా ఉన్న కాలంలో ఉపాధి హామీ చట్టం తేవడానికి చేసిన కృషిని ఈ సందర్భంగా విఎస్ఆర్ వివరించారు. ఈ చట్టంపై జరుగుతున్న దాడిని తిప్పి కొట్టి, చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చొల్లంగి పేటలోని కొబ్బరిచెట్టు పేట కాలనీని సందర్శించారు. అక్కడ కాలనీవాసులు డ్రెయిన్లు లేక ఇళ్ల దగ్గర నిలిచిపోయిన మురుగు నీటిని చూపించారు. మురుగుతో వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర అమలు ఇక్కడ కనిపించట్లేన్నారు. తమకు మూడు నెలలుగా కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని, వాడుకున్న కరెంటు యూనిట్ల కంటే 5 రకాలు చార్జీలు పేరుతో వేసిన బిల్లే ఎక్కువగా ఉందని జి.వేమవరం మహిళలు వాపోయారు. వంద యూనిట్లు వాడుకుంటే రూ.3,500 బిల్లు వచ్చిందిని తెలిపారు. కొత్తూరు ఎస్‌సి కాలనీలో పెద్దలతో, కొత్తూరు మహాలక్ష్మి గుడి ఆవరణలో మత్స్యకార పెద్దలతో బృందం సమావేశమైంది. 2024 వేట నిషేధ పరిహారం నేటికీ రాలేదని మత్స్యకారులు తెలిపారు. బోట్లకు రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో వేటకు వెళ్లే చాలా మంది పేర్లు నమోదు కాలేదని తెలిపారు. సొసైటీలకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందించాలని వారు వినతిపత్రం అందించారు. పటవల గ్రామంలో కౌలు రైతులు వినతి పత్రం ఇచ్చారు. కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, కులం పేరున ఒసిలకు భరోసా ఇవ్వడం లేదని తెలిపారు. పాత కోరంగి వెళ్లడానికి నిర్మించిన రోప్ వే స్థానంలో పర్మినెంట్ బ్రిడ్జి నిర్మించాలని, ఆక్వా పరిశ్రమల కాలుష్య కారకాలు కోరంగి నదిలో కలిసి పాత కోరంగి పంట కాలువలోకి వచ్చి తమ పంట పొలాల్లో దిగుబడి తగ్గిపోతుందని, దీన్ని నివారించాలని గ్రామస్తులు కోరారు. ప్రతాప్ నగర్ కాలనీలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉపాధి లేక గ్రామంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. తాళ్లరేవు పంచాయతీ మాధవ రాముడు పేట శ్రీరామ నగర్‌లో మురుగునీటి పరిస్థితిని ప్రజలు బృందానికి చూపించారు. రెడ్డివారి పేట ప్రజలు బృందంతో మాట్లాడుతూ జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయిలు వేశారని, కాని వీటి నుంచి నేటికీ నీరు రాలేదని వాపోయారు. నీరు లేక ఎండిపోతున్న చేలను రైతులు బృందానికి చూపించారు. దశాబ్దాలుగా అన్ని కులాల వారు ఇక్కడ సాగు చేసుకుంటున్నారని, నేటికీ భూమిపై హక్కు పత్రాలు ఇవ్వలేదని రైతులు వాపోయారు. సాగునీటి కోసం తాళ్లరేవు ఇరిగేషన్ ఆఫీస్ దగ్గర రైతులు చేస్తున్న ఆందోళనకు ప్రజా చైతన్య యాత్ర బృందం మద్దతు తెలిపింది. సిపిఎం, కౌలు, రైతు సంఘం నాయకులు సాగునీటి కోసం వారం రోజులుగా చేస్తున్న ఆందోళనలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఆయన అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. అనంతరం అధికారులు స్పందించారు. మోటార్లతో నీటిని తోడి చేలకు అందించే చర్యలు చేపట్టారు. నీలపల్లి పంచాయతీ సిద్ధార్థ నగర్ శ్మశాన సమస్యను పరిశీలించారు. మండలంలో సాగునీటి సమస్యకి కారణంగా వున్న ఇంజరంలోని ఆర్ అండ్ బి వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. కాలువపై అడ్డంగా నిర్మించిన చప్టా కారణంగా నీరు రావట్లేదని రైతులు బృందానికి తెలిపారు. తక్షణమే వంతెన నిర్మించాలని కోరారు. అనంతరం జార్జి పేట పంచాయతీ తూర్పు పేటలో కోరంగి కంపెనీ భూములు సమస్యపై ప్రజలు బృందానికి వివరించారు. తాళ్ళరేవు పంచాయతీ రచ్చవారిపేట మత్స్యకార గ్రామంలో సమస్యలను వివరించారు. కోరంగి కాలువలోకి ఆక్వా కంపెనీలు వ్యర్థాలను వదిలేస్తున్నాయని, దాంతో నీరు కలుషితమై కాలువలో చేపల వేటకు వీలు లేకుండా పోయిందన్నారు. కరప మండలం, కాజులూరు మండలాల్లోనూ ప్రజా చైతన్య యాత్రలు జరిగాయి. కరపలోని నక్క వారి పేటలో విషజ్వరాలు ప్రబలిన ప్రాంతంలో బృందం పర్యటించిది. ఇక్కడ వందకు పైగా దళితుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒకు వినతిపత్రం అందించారు. కాజులూరు మండలం ఒంటితాడి గ్రామంలో మత్స్యకారుల కాలనీలో తీవ్ర తాగునీటి సమస్యను బృందం గుర్తించింది. స్థానిక సమస్యలపై సిపిఎం కృషి ప్రారంభమైంది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. ప్రజలు కూడా ఇందులో భాగస్వాములైతే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

## కుక్కదాడిలో మృతి చెందిన బాలుడు

అమరావతి : గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ పక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు.

# వ్యక్తిత్వానికి మచ్చుతునక భగత్ సింగ్

1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్‌తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 - 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడబడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ 'తుపాకులు నాటుతున్నా' అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చుమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంద్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. ఔుతీత్ఝుత్ శీట జుఇవఎబ్అశీఅ ాాఅ ాావత్వఅఎవ ాాట ఐమ్ఫ్ష్ట్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.



# బాలరాముడి నుదుట మెరిసిన సూర్య తిలకం

అయోధ్య: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అయోధ్యలో ని రామ మందిరంలో బాల రాముని ఎదుట సూర్యతిలక్ మెరి సి, భక్తులకు నేత్రానందం కలిగించింది. ప్రపంచంలో రామ భక్తులందరికీ ఆనందం కల్గించేందుకు సూర్య తిలక్ వేడుకను శ్రీరా మ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఓ వీడియోను పోస్ట్ చేసింది. అలాగే శ్రీ రామలల్లా కు రామనవమి సందర్భంగా మహా మస్తకాభిషే కం నిర్వహించిన ఫోటోలను ట్రస్ట్ పోస్ట్ చేసింది. శ్రీరామనవ మి సందర్భంగా అయోధ్య మందిరం భక్తులతో కిటకిటలాడింది. దేశవిదేశాలనుంచి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి బాలరాముడు దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి నాలుగు నిముషాల సేపు శ్రీరాముడి నుదుటి మీద సూర్యతిలక్ ధగధగలాడిందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా పేర్కొన్నారు. సూర్యుడి కిరణాలు శ్రీరాముడి నుదుటను పడిన దృశ్యాన్ని చూసిన భక్తులు ఆనందంతో పులకించి పోయా రు. నృత్యాలు చేశారు. జై శ్రీ రామ్ నినాదాలతో ఆలయం మార్మోగింది. గతంలోనూ సూర్యుని కిరణాలు రామ విగ్రహాన్ని తాకేట ట్లు ఏర్పాట్లు చేసినా ఈ సారి విజయవంతంగా దర్శనం లభించిందన్నారు. ఆ అద్భుతాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు టీవీల ద్వారా తిలకించారు. ఈ రామనవమి సందర్భంగా, డ్రై ఫ్రూట్ లడ్డూలు, కొత్తిమీర లడ్డూలను ప్రసాదంగా అందజేసినట్లు ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటలనుంచే పెద్దఎత్తున భక్తులు శ్రీరాముడిని దర్శించుకున్నారు. ఉదయం 9-30 గంటలనుంచి 10-30 గంటల వరకూ స్రీరాముడికి పాలు,పెరుగు, నేయితో పాటు సరయూ నది నుంచి తెచ్చిన పవిత్ర జలాలతో మహా అభిషేకం నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలు, ఆభరణాలతో పాటు ఘనంగా బంగారు కిరీటాన్ని ధరింపజేశారు. 56 రకాల రుచికరమైన వంటకాలతో కూడిన నైవేద్యాన్ని సమర్పించి, ఘనంగా ఆరతి సమర్పించినట్లు ట్రస్ట్ తెలిపింది.



# విఆర్‌ఏల గోడు పట్టించుకోరేం!

గ్రామాలలో ఎంత చిక్కుముడి వున్న భూముల వివరాలు తెలియాలన్నా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (విఆర్‌ఏ) లకే సాధ్యం. ఏ సర్వే నెంబర్‌లో ఎవరి భూమి ఉంది? ఎక్కడ వుంది? అనే విషయాలు చటుక్కున చెప్పగల సామర్థ్యం వీరి సొంతం. ప్రభుత్వ పెద్దలు, అధికారులు గ్రామ పర్యటనకు వచ్చి ముగించుకుని వెళ్లే వరకూ.. వారికి కావలసిన అన్ని రకాల సేవలు వీరితోనే చేయిస్తారు. అనాథలు చనిపోతే, వారి పంచనామా, అంత్యక్రియలు జరిపించేదీ వీరే. గ్రామాలలో ఎవరికి ఏ అవసరం వచ్చినా మొదట వివరాలు అడిగేది విఆర్ఎలనే. చాకిరి బారెడు, జీతం మాత్రం గొర్రె తోక లాగా బెత్తెడు. రాష్ట్ర విభజన తర్వాత నేటి వరకు విఆర్‌ఏల జీతాలు పెరగలేదు. తాము అధికారంలోకి వస్తే విఆర్‌ఏలకు జీతాలు పెంచుతామంటూ టిడిపి, వైసిపి రెండూ పోటీలు పడి వాగ్దానాలు కురిపించాయి. 2015లో జగన్ మోహన్ రెడ్డి విఆర్ఎల ధర్నా శిబిరానికి వచ్చి నెలకు రూ.15,000 జీతం ఇస్తామంటూ వాగ్దానం చేశారు. గద్దెనెక్కారు కానీ, జీతం పెంచింది లేదు. విఆర్‌ఎ లకు కరువు భత్యం చెల్లించేవారు. దీనిని జీతంలో కలపడం వల్ల ఐదేళ్ళ కాలంలో జీతం పెరుగుదల కన్పించేది. కానీ, వైసిపి ప్రభుత్వం అప్పటి వరకు విఆర్ఎలకు ఇస్తున్న డి.ఎ ఎత్తివేసింది. అంతేగాక ఒక్కో విఆర్‌ఎ నుండి 14-15 వేల రూపాయలు రికవరీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఏలు 2023-2024లో చేసిన పోరాట ఫలితంగా వైసిపి ప్రభుత్వం రూ.500 డిఎ చెల్లించేలా ఉత్తర్వులు జారీచేసింది. అయితే గతంలోలాగా డిఏ ని జీతంలో కలపక పోవడంతో వీరు జీవితాంతం నష్టపోతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాకైనా జీతాలు పెరుగు తాయని, గతంలో లాగా డిఎని జీతంలో కలుపుతారని, ప్రమోషన్లు అమలు చేస్తారని విఆర్ఎలు ఆశించారు. కానీ, గత 9 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం విఆర్ఎల సమస్య ఏ ఒక్కటీ పరిష్కరించలేదు. పైగా నిబంధనలకు విరుద్ధమైన డ్యూటీలు వేస్తోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లి రెవెన్యూ ఆఫీసులో అగంతకులు ఫైళ్ళు తగులపెట్టడంతో, రికార్డులను కాపాడాలంటూ విఆర్ఎలకు నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు వేశారు. పురుషులతో పాటు మహిళలకూ నైట్‌డ్యూటీలు వేశారు కాని వారి మాన, ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోలేదు. దీనికి తోడు ఇసుక అక్రమ రవాణా, బియ్యం అక్రమ తరలింపుల వార్తలు సంచలనంగా మారడంతో వీటి రక్షణ నిమిత్తం విఆర్ఎలకు సంబంధం లేకపోయినా డ్యూటీలు వేశారు. ఫలితంగా విఆర్ఎలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సి వచ్చింది. ఇదేగాక రీసర్వే పేరుతో మైళ్ల కొద్దీ ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేయాల్సి వచ్చింది. అదనపు పని భారం పెంచినా అందుకు అవసరమైన టిఏ, డిఏ లు గురించి పట్టించుకోలేదు. అదనపు పని భారానికి ఆర్థిక సమస్యలు కూడా తోడవడంతో విఆర్ఏ ల కుటుంబాలు పస్తులతో గడపాల్సిన స్థితికి నెట్టబడ్డాయి. తమపై మోపిన అదనపు పనిభారాన్ని తగ్గించాలని, నిబంధనలకు విరుద్ధంగా వేసిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలని విఆర్ఎలు.. మంత్రులు, అధికారులకు, ఇతర ప్రజాప్రతినిధులకు విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించారు. ప్రభుత్వ పెద్దలలో స్పందన లేకపోవడంతో శాంతియుతంగా 2024 డిసెంబర్ 18వ తేదీన సిసిఎల్ఏ కు సామూహిక రాయబార కార్యక్రమానికి పూనుకున్నారు. ప్రభుత్వం పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించినా దానిని అధిగమించి మంగళగిరి సిసిఎల్ఎ ఆఫీసు దగ్గర ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాపిత పోరాట ఫలితంగా మహిళలను నైట్ డ్యూటీల నుండి మినహాయిస్తూ సిసిఎల్ఎ డిసెంబర్ 27న ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన డిమాండ్ల పైనా ప్రభుత్వానికి సానుకూలంగా ప్రతిపాదనలు పంపించారు. తెలంగాణ ప్రభుత్వం గత మూడేళ్ళుగా విఆర్ఎలకు పేస్కేల్ జీతాలు చెల్లిస్తున్నది. ఇంకో 3 వేల మంది నామినీలకు పేస్కేల్ జీతాల కోసం అక్కడ పోరాటం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా విఆర్ఎలకు పేస్కేల్ జీతాలు చెల్లించాలని కోరుతుంటే ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి. దశాబ్దాలుగా పని చేస్తున్న నామినీలను విఆర్ఎలుగా గుర్తించడం లేదు. రాష్ట్ర వ్యాపితంగా ఏళ్ళ తరబడి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడంలేదు. దీనివల్ల ఈ పోస్టులకు అర్హులైన విఆర్ఎలు వయోపరిమితి దాటిపోయి, తమకు అన్యాయం జరుగుతోందని ఆందోళన చెందుతున్నా పాలకులు స్పందించడంలేదు. పాలకులు మారుతున్నారే తప్ప విఆర్ఎల జీవితాలలో మార్పు రావడంలేదు. సిఐటియు అండతో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, రెవెన్యూ మంత్రికి పలుమార్లు రాయబారాలు నిర్వహించింది. ప్రభుత్వంలో చలనం లేదు. ఈ నేపథ్యంలో విఆర్ఎలు మరో పోరాటానికి సన్నద్ధమవుతున్నారు. తమ న్యాయమైన పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతునిచ్చి తోడ్పడాలని వారు కోరుకుంటున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులతో పాటు పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



# ఏడడుగుల కండక్టర్ అన్సారీ

**కష్టాన్ని గుర్తించిన రేవంత్ రెడ్డి**
**ఆర్టీసీలోనే వేరే విభాగానికి బదిలీ చేయాలని ఆదేశాలు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సోషల్ మీడియా బలం అంటే ఇదే! రెండు రోజుల క్రితం కండక్టర్ అహ్మద్ అన్సారీ కష్టం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆయన హైట్ చూస్తే దాదాపు ఏడడుగులు! చేసే ఉద్యోగం చూస్తే ఆర్టీసీలో బస్సు కండక్టర్. మన ఆర్టీసీ బస్సుల టాప్ చూస్తే 6.4 అంగుళాలు. దాంతో ఆయన హైట్ తో ఇబ్బందులు పడుతూ తల ఒక వైపుకు వంచి విధులు నిర్వహిస్తున్నారు. రోజూ ఆ బస్సులో ప్రయాణించే దివ్య అనే ఉద్యోగి ఆయన కష్టం చూసి పాపం చలించిపోయి వీడియో తీసి రీల్స్ లో వదిలింది. ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. చూసిన వాళ్ళు షేర్ చేశారు. కొన్ని పత్రికలు వెబ్ సైట్స్ లో ప్రచురించాయి. మొత్తానికి అన్సారీ కష్టం వైరల్ అయ్యింది. జనం దృష్టిలో పడి అయ్యో పాపం అనుకున్నారు! మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళింది! రేవంత్ రెడ్డి స్పందించారు. మెడ వంచి ఎన్నాళ్ళు కష్టం పడతారంటూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సూచించారు. ఆయన ఆర్టీసీ ఎండి సజ్జనార్ తో మాట్లాడారు. అన్సారీ ని ఆర్టీసీ లో వేరే విభాగానికి మార్చాలని ఆదేశాలు జారీ చేశారు. హెడ్ ఆఫీస్ కు లేదా ఎంజిబిఎస్ బస్టాండ్ కు మార్చాలని నిర్ణయించారు. అమీన్ అహ్మద్ అన్సారీ హైదరాబాద్ చాంద్రయణ గుట్ట దగ్గరలో వున్న షాహీ నగర్ లో నివాసం వుంటున్నారు. అన్సారీ తండ్రి హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ అనారోగ్యంతో 2021లో చనిపోయారు. కుమారుడు అన్సారీ ఇంటర్ మాత్రమే చదివి ఉండటంతో కారుణ్య నియామకం కింద ప్రభుత్వం ఆర్టీసీలో కండక్టర్ ఉద్యోగం ఇచ్చింది. మెహదిపట్నం ఆర్టీసీ డిపోలో కండక్టర్ ఉద్యోగం! ఏడడుగుల పొడవు ఉండటంతో విధులు నిర్వర్తించడం అతనికి సవాలుగా మారింది. సహజంగా ఆర్టీసీ టాప్ ఆరు అడుగుల నాలుగు అంగుళాల ఎత్తు మాత్రమే ఉంటుంది! అంటే 195 సెంటి మీటర్లు! అన్సారీ ఎత్తు 214 సెంటి మీటర్లు. విధుల్లో భాగంగా గంటల తరబడి తల వంచి ప్రయాణించడం అనేక కష్టాలు అనారోగ్య సమస్యలు తెచ్చి పెట్టింది. మెడ నొప్పితో పాటు వెన్ను నొప్పి, నిద్ర లేమితో ఇబ్బందులు పడుతున్నానని, వీక్లీ ఆఫ్ రోజు ఆసుపత్రికే పరిమితం అని అన్సారీ ఆవేదన వ్యక్తం చేశారు. అతని రూట్ లో రోజు ప్రయాణించే వారు కూడా అన్సారీ కి ఆర్టీసీ లోనే మరేదైనా ఉద్యోగం ఇవ్వాలని ఇప్పటికే చాలామంది మెయిల్స్ చేశారు. మొత్తానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. డైనమిక్ సిఎం స్పందించారు. వెంటనే అతనికి వేరే విభాగానికి బదిలీ చేయనున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనార్ తెలిపారు.



# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిపాదిత నేపథ్యాలను దృష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమాలను అన్ని స్థాయిలో నిర్వహించుకోవాలని అధికారులను సూచించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం -2025 ఏప్రిల్ 8 నుండి 22 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రని విజయవంతం చేద్దాం

**చౌటుప్పల్:జై భీమ్ న్యూస్**

బీసీ,ఎస్సి,ఎస్టీ రాజ్యాధికార సాధనా జేఏసి, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 14 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్ జిల్లాలో డాక్టర్ విశారదన్ మహారాజ్ నిర్వహించబోయే మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ అన్నారు.సోమవారం ఆయన చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో యువత మరియు కొంతమంది గ్రామ పెద్దలను కలిసి మా భూమి రథయాత్ర ప్రాముఖ్యత గురుంచి వివరించి వారిని ఆదిలాబాద్ కు రావాల్సిందిగా ఆహ్వానించారు. బీసీ,ఎస్సి,ఎస్టీ ప్రజలం అందరం కలిసికట్టుగా పోరాడి తెలంగాణ రాష్ట్రంలో మన రాజ్యాన్ని స్థాపించుకుందామన్నారు. గట్టు సుధాకర్ ముదిరాజ్ బొమ్మ అనిల్, బొమ్మ విష్ణు, వడ్డేపలి రాజు, బొమ్మ వంశీ, మల్కాపూర%శీ% చందు, బొమ్మ లింగస్వామి కలిసిన వారిలో ఉన్నారు.






# వయో వృద్ధులతో మర్యాదగా మెలగాలి

**జిల్లా కలెక్టర్ డా సత్య శారద**




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వయో వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం దివ్యాంగుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కుటుంబ సభ్యులు బాధ్యతగా తమ తల్లిదండ్రులను పోషించి సంరక్షించాలని అన్నారు. వయో వృద్ధులను గౌరవించే గొప్ప సంస్కృతి మనదని, వారితో గౌరవంగా ఉంటూ ప్రేమతో మసులుకోవాలని సూచించారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, నియమావళి రూల్స్ 2011 అమలు చేయడంతో పాటు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేస్తూ మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అధికారులు వెంటనే విచారించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్ధుల సమస్యల వివరాలను సేకరించి, నెలకు ఒకసారి వృద్ధుల కుటుంబాలను సందర్శించి వారికి భరోసా ఇవ్వాల్సిందిగా ఎస్.హెచ్ ఓ లను కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క వయోవృద్ధునికి ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలన్నారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం పై ప్రతి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వయోవృద్ధుల కొరకు జిల్లాలో డే కేర్ సెంటర్, అనాథలైన ఒంటరి వయోవృద్ధుల వృద్ధాశ్రమంను మంజూరు చేయవలసిందిగా సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఏసిపి తిరుపతి, డిఆర్ డిఓ కౌసల్యా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివ రావు, ఎంజీఎం ఆర్ఎంఓ శశి కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, డీసీహెచ్ రామ్మూర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ని 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారంలోగ ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రూట్ మ్యాపును తయారుచేసి వెంటనే అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని కొన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని కూడా వారంలోగా ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు సంచులు సరిపోను నిల్వ ఉంచాలని, ధాన్యము తూచే కాంటాలు సరిగా ఉన్నాయా లేదా అని ముందే చూసుకోవాలన్నారు. ధాన్యంలో తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లు కూడా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో పేమెంట్స్ జరగాలని అన్నారు. క్రమ పద్ధతిలో రైతులకు కూపన్లు అందజేయాలని, వాటి ప్రకారంగానే కొనుగోలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని కలిసిన శేఖర్ రావు

**హైదరాబాద్:(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మంత్రుల నివాసం నందు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు.



# ఆరోగ్య సూత్రాలను పాటించాలి






**పెగడపెల్లి పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**
**కేయూ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎప్పుడు ప్రత్యేకమే**
**ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు కొనసాగించడమే ప్రధాన లక్ష్యం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం పెగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి శైలజ ఎం సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమంలో ఆరోగ్య భద్రత పట్ల పాటించాల్సిన సూత్రాలను అవగాహన కల్పించే విధంగా కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచగలమని పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యం భద్రత, పరిసర ప్రాంతాల శుభ్రత, వ్యాయామం చేయడం వాటన్నిటిని పాటించడం వల్ల ఆరోగ్యాలను మెరుగుపరచుకోగలంమని విద్యార్థులకు సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిరంతరంగా ఎన్ఎస్ఎస్ సేవలను కొనసాగించడాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎన్ రమణ అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి శైలజ ఎం సౌజన్య అధ్యాపకురాలు డి ప్రియాంక, విద్యార్థినీ విద్యార్థులు కోఆర్డినేటర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరంగల్‌లో జాబ్ మేళా ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ ఆరా!

**టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సింహా, సీఆర్ఓ ప్రదీప్, ఓఎస్డీ సుమంత్, శ్రీనివాస్‌తో భేటీ**
**జాబ్ మేళా విజయవంతం చేయాలని మంత్రి సురేఖ ఆదేశం**

**హైదరాబాద్:(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని తన నివాసంలో జాబ్ మేళా నిర్వాహకులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సింహా, సీఆర్ఓ ప్రదీప్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి ఓఎస్డీ నార్ల సుమంత్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ఈ జాబ్ మేళకు హాజరవుతున్న కంపెనీల వివరాలు మంత్రి సురేఖకి వారు వివరించారు. అయితే, అత్యధిక నిరుద్యోగ యువతకి ఈ జాబ్ మేళను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి వారికి సూచించారు. జాబ్ మేళా కి హాజరయ్యే వారికి భోజనం, మంచి నీటి ఏర్పాటు చేయాలని... అందుకోసం తాను వ్యక్తిగతంగా ఆర్థికంగా కూడా సహకారం అందిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో... ఎండలు బాగా ఉన్నాయని... జాబ్ మేళాకు హాజరయ్యే వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. అక్కడ రెండు లేదా మూడు అంబులెన్స్ కూడా జాబ్ మేళా వద్ద ఉంచాలని ఎవరికైనా నిరుద్యోగులకు ఆ సమయంలో అనారోగ్యం లేదా అస్వస్థత ఏర్పడితే వాటి ద్వారా వారికి వైద్య సదుపాయం అందించవచ్చని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీసులు, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది రాకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసుకునేందుకు తగిన ప్రణాళికలు రచించాలని మంత్రి సురేఖ వెల్లడించారు.



కాగా, వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వివరాలను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. నిర్వాహకులు ఇటీవల మంత్రి చేత విడుదల చేయించిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో ప్రారంభం అవుతుందని తెలిపారు.

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

**పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు**
**తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి**
**దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి**
**బిజెపి, బిఆర్ఎస్ రెడూ ఒక్కగూటి పక్షులే**
**కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం**
**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్7(జై భీమ్ న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.



# గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

**గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు**
**చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల**
**అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం**

**విశాఖపట్టణం,ఏప్రిల్7(జై భీమ్ న్యూస్):**

గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమెట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

**హైదరాబాద్,ఏప్రిల్ 7(జై భీమ్ న్యూస్) :**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది.

## అమూల్ బ్రాండ్ రెవెన్యూ లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చు




దేశంలోని ప్రముఖ డెయిరీ బ్రాండ్ అమూల్ రెవెన్యూ ఈ ఆర్థిక సంవత్సరంలో పది శాతం పైగా పెరిగి లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చు. అమూల్ పాలు, అనుబంధ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణం. గుజరాత్ సహకారర పాల మార్కెటింగ్ సమాఖ్య (జిసి ఎంఎంఎఫ్) తన డెయిరీ ఉత్పత్తులను 'అమూల్' బ్రాండ్ కింద విక్రయిస్తుంటుంది. ఇంకా సంస్థ 16 జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలు సొంతంగా స్థానిక జిల్లా మార్కెట్లలో విక్రయిస్తుంటాయి. అమూల్ బ్రాండ్ మొత్తం రెవెన్యూ 202526లో లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చునని, ఇంతకు ముందు సంవత్సరంలో అది సుమారు రూ. 90 వేల కోట్లుగా ఉందని జిసిఎంఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా 'పిటిఐ' ఇంటర్వ్యూలో చెప్పారు. 'జిసిఎంఎంఎఫ్‌లో మేము ఈ ఆర్థిక సంవత్సరంలో 14 శాతం వృద్ధితో రూ. 75 వేల కోట్లకు చేరుకోవాలని లక్షంగా పెట్టుకున్నాం' అని మెహతా డిమాండ్ వృద్ధిని ఊహిస్తూ చెప్పారు. 18 సభ్య సంఘాల ద్వారా అమూల్ ఉత్పత్తుల సరాసరి మార్కెటింగ్ నుంచి టర్నోవర్ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 25 వేల కోట్లుగా ఉంటుంది. దీనితో మొత్తం రెవెన్యూ లక్ష కోట్ల రూపాయలకు చేరుతుంది.

## ఒక్క డాలర్‌కు 10 లక్షల రియాళ్లు ట్రంప్ దెబ్బకు ఇరాన్ కరెన్సీ కుదేలు



టెహరాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇరాన్ ఆర్థికంగా కుదేలు అవుతోంది. ఇరాన్ కరెన్సీ రియాల భారీగా పతనమైంద. డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ ఏకంగా 1043000కు పడిపోయింది. ముమ్ముందు ఇది మరింత క్షీణించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్ రెండవ సారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియాల్‌పై ఒత్తిడి విపరీతంగా పెరుగుతోంది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలే ఇందుకు కారణం. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించారు. అంతే కాదు. బరాక్ ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి కూడా ట్రంప్ వైదొలిగారు. ట్రంప్ రెండవ విడత అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధమైన ఒత్తిడి కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల ఇరాన్‌పై భారీగా ఆంక్షలు విధించారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంస్థలను ట్రంప్ లక్షంగా చేసుకున్నారు. అణు ఒప్పందంపై నేరుగా చర్చలకు రావాలని కోరుతూ ట్రంప్ ఇటీవల రాసిన లేఖపై ఇరాన్ సానుకూలంగా స్పందించలేదు. దీనితో ఇరాన్‌పై బాంబులు వేస్తామని ట్రంప్ ఒక ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

## పడిపోతున్న మార్కెట్‌ను అద్భుతాలు చేసిన మ్యూచువల్ ఫండ్స్..




స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రాబడి లభిస్తుంది. కానీ దానిలో రిస్క్ కూడా అంతే ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మార్కెట్ కంటే తక్కువ రిస్క్‌తో కూడుకున్నదిగా పరిగణిస్తారు. గత కొన్ని నెలలుగా స్టాక్ మార్కెట్లో అమ్మకాలు కనిపిస్తున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పరస్పర సుంకం కారణంగా మార్కెట్లో భయాందోళనలు నెలకొన్నాయి. కానీ వాల్ స్ట్రీట్‌లో అమ్మకాలు మరియు గందరగోళం మధ్య, కొన్ని మ్యూచువల్ ఫండ్‌లు అద్భుతాలు చేశాయని మీకు తెలుసా. గత 3 సంవత్సరాలలో, ఇది పెట్టుబడిదారులకు బలమైన రాబడిని ఇచ్చింది. స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రాబడి లభిస్తుంది. కానీ దానిలో రిస్క్ కూడా అంతే ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మార్కెట్ కంటే తక్కువ రిస్క్‌తో కూడుకున్నదిగా పరిగణిస్తారు. మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల మ్యూచువల్ ఫండ్స్ తక్కువగా ప్రభావితమవుతాయి. 3 సంవత్సరాలలో గొప్ప రాబడిని ఇచ్చే మ్యూచువల్ ఫండ్ల జాబితాలో మొదటి పేరు నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్. ఈ మ్యూచువల్ ఫండ్ గత మూడు సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 17.03 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ×జ×జ× ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ పెట్టుబడిదారులకు 15.30 శాతం రాబడిని ఇచ్చింది. బరోడా బిఎన్‌పి పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ కూడా పెట్టుబడిదారులను ధనవంతులను చేసింది. ఈ ఫండ్ 3 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 13.47 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. ఈ డేటా ఏప్రిల్ 1, 2025 వరకు ఉన్న రిటర్న్‌లకు సంబంధించినది.



## అతి తక్కువ పెట్టుబడి..

### ఇంటి నుండే పొటాటో చిప్స్ తయారీ..

ఉద్యోగం కంటే వ్యాపారంపైనే ఎక్కువ ఆసక్తి చూపే వారు చాలా మంది ఉన్నారు. మీరు కూడా ఒక వ్యాపార ఆలోచన కోసం చూస్తున్నట్లయితే, మంచి వ్యాపారం గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బంగాళాదుంప చిప్స్ తయారీ గురించి (పొటాటో చిప్స్ తయారీ వ్యాపారం). ప్రతి సీజన్‌లో ఈ చిప్స్‌కు డిమాండ్ ఉంటుంది. ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు పూర్తి సమాచారాన్ని పొందండి. అనేక రకాల కంపెనీలు చిప్‌లను తయారు చేయడం ద్వారా మార్కెట్లో వ్యాపారం చేస్తున్నాయి. దీని ద్వారా అనేక పెద్ద కంపెనీలు కూడా భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. ఇంట్లోనే సులభంగా చిప్స్ తయారు చేసుకోవడం ద్వారా మీరు చాలా డబ్బు సంపాదించవచ్చు. మీరు కేవలం రూ.850కి ఒక యంత్రాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. తరువాత మీరు దానిలో ఎక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా పెద్ద ఎత్తున చేయవచ్చు. మీ వ్యాపారం పెద్దదిగా పెరిగితే, మీ ఆదాయం మరింత పెరగవచ్చు. ఒక వ్యాపారం ప్రారంభించినప్పుడల్లా దాని యంత్రాల ధర రూ. 10,000-15,000 ఉంటుందని అంచనా. కానీ యంత్రం ధర కేవలం రూ. 850 మాత్రమే. ఇది కాకుండా, ముడిసరుకు కోసం కూడా కొంత ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రారంభ దశలో ముడిసరుకు రూ.100-200కే లభిస్తుంది. మీరు ఈ యంత్రాన్ని ఆన్‌లైన్‌లో సులభంగా పొందవచ్చు. మీరు చిప్స్‌ను ఏదైనా టేబుల్‌పై ఉంచడం ద్వారా సులభంగా కత్తిరించవచ్చు. ఇది ఎక్కువ స్థలాన్ని తీసుకోదు. పనిచేయడానికి విద్యుత్ అవసరం లేదు. మీరు దీన్ని చేతితో సులభంగా ఆపరేట్ చేయవచ్చు. మహిళలు లేదా పిల్లలు ఎవరైనా దీన్ని ఆపరేట్ చేయవచ్చు. ఈ రోజుల్లో ఇన్‌స్టంట్ ఫ్రైడ్ చిప్స్ తినే ట్రెండ్ బాగా ప్రాచుర్యం పొందింది. జనాలు చిప్స్ వేయించి వాళ్ళ ముందే తింటారు. అటువంటి పరిస్థితిలో మీరు ఒక బండి లేదా దుకాణం తెరిచి చిప్స్ వేయించి వెంటనే అందించవచ్చు. మరొక మార్గం ఏమిటంటే, మీరు వాటిని చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసి ప్రజలకు ఇవ్వవచ్చు. కొంచెం నైపుణ్యం జోడించిన తర్వాత చిప్స్ మొదలైనవి అమ్మే దుకాణదారులను సంప్రదించండి. క్రమంగా మీ నెట్‌వర్క్ పెరుగుతుంది. మీరు ఈ చిన్న వ్యాపారాన్ని చాలా విస్తరించవచ్చు.

## మాంద్యానికి ట్రంప్ ఆజ్యం జెపి మోర్గాన్ అంచనా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించనున్నారని అంతర్జాతీయ సంస్థలు గగ్గొలు పెడుతోన్నాయి. వాణిజ్య యుద్ధానికి తెర లేపి ఇప్పటికే స్టాక్ మార్కెట్లను కుప్పకులేలా చేసిన ట్రంప్ విధానాలు మరిన్ని ప్రమాదాలను సృష్టించనుందని హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది చివరి నాటికి ఆర్థిక మాంద్యం చుట్టుముట్టనుందని భావిస్తున్నాయి. ట్రంప్ టారిఫ్ చర్యలు ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టబోతున్నాయని దిగ్గజ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ విశ్లేషించింది. ట్రంప్ చర్యల వల్ల అమెరికాలో మాంద్యం వచ్చే అవకాశం 60 శాతానికి చేరుకుందని అంచనా వేసింది. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది చివరి నాటికి మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని విశ్లేషించింది. సంక్షోభం రావడానికి గతంలో 40 శాతం అవకాశాలుండగా.. ఇది ఇప్పుడు 60 శాతానికి చేరిందని పేర్కొంది. యూఎస్ వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద ప్రమాదంగా మారిందని తెలిపింది. ఈ పరిణామాలు స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)పై తీవ్ర పరిణామాన్ని చూపే అవకాశం ఉందని జిపి మోర్గాన్ సీఈఓ, ఆర్థిక నిపుణులు మైఖేల్ ఫెరోలి తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ 2025 చివరి నాటికి మాంద్యంలోకి జారుకోనుందన్నారు. ఫలితంగా ఉద్యోగ నష్టాలు తప్పవని తన నివేదికలో వెల్లడించారు. 2025 ద్వితీయార్థంలో జీడీపీ తగ్గుముఖం పడుతుందని తెలిపారు. మూడవ త్రైమాసికంలో 1 శాతం, నాలుగవ త్రైమాసికంలో 0.5 శాతం తగ్గుదల ఉంటుందని జెపి మోర్గాన్ అంచనా వేసింది. ఇది నిరుద్యోగానికి దారి తీయనుందని స్పష్టం చేసింది. జెపి మోర్గాన్ రిపోర్ట్ ప్రకారం.. అమెరికాకు దీటుగా ఇతర దేశాలు వేసే టారిఫ్‌లతో యూఎస్‌లో వస్తు ధరలు 1-1.5 శాతం వరకు పెరుగుతాయి. దీంతో ద్రవ్యోల్బణం పెరగనుంది. ఇదే విధానాలు కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగ సృష్టి నిలిచిపోవడంతో పాటు, ఉన్న ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించొచ్చు. మాంద్యం వల్ల అమెరికాలో ఉద్యోగాలు ఊడిపోనున్నాయి. ఆర్థిక సంక్షోభం వల్ల నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరిగే అవకాశముంది. కొత్త ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయి. ఇందుకు ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాలే ప్రధాన కారణం. జెపి మోర్గాన్‌తో పాటు బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ప్రముఖ ఆర్థిక పరిశోధనా సంస్థలు ట్రంప్ చర్యలను తప్పుబట్టాయి. అధిక టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థను పతన దిశగా నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. ఈక్విటీ మార్కెట్లు ఇప్పటికే ఒత్తిడిలోకి జారుకున్నాయని హెచ్ఎస్‌బిసి పేర్కొంది. యూఎస్ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. ఎస్అండ్‌పీ గ్లోబల్ కూడా అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారిపోయే అవకాశాన్ని 35 శాతానికి పెంచింది. గోల్డ్‌మన్ సాచ్స్ వంటి కంపెనీలు అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లడం ఖాయమని ఇటీవలే పలు రిపోర్టులో తెలిపాయి.




## తగ్గిన బంగారం, వెండి ధరలు..

బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. కాగా.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో స్టాక్ మార్కెట్లు, ఎల్లో మెటల్స్, క్రూడ్ ఆయిల్ ధరలు అతలాకుతలమవుతున్నాయి.. భారీగా పతనమవ్వడంతో రెండు రోజుల క్రితం బంగారం ధర భారీగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. కాగా.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో స్టాక్ మార్కెట్లు, ఎల్లో మెటల్స్, క్రూడ్ ఆయిల్ ధరలు అతలాకుతలమవుతున్నాయి.. భారీగా పతనమవ్వడంతో రెండు రోజుల క్రితం బంగారం ధర భారీగా తగ్గింది. అయితే, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్నిసార్లు ధరలు తగ్గుతుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 07 ఏప్రిల్ 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.83,090, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.90,650 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.83,240, 24 క్యారెట్ల ధర రూ.90,800 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,090, 24 క్యారెట్ల రేటు రూ.90,650 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650 గా ఉంది.



# రూ. 39.25 కోట్లు ఖర్చు చేస్తే.. కావ్య నిండా ముంచేసిన ముగ్గురు..

ఐపీఎల్‌లోని ప్రతి ఫ్రాంచైజీ యజమాని తాము ఎంత డబ్బు ఖర్చు చేసినా, అది తమ జట్టుకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని కోరుకుంటారు. అదే క్రమంలో ఖర్చుకు వెనకాడకుండా ప్లేయర్లను కొనుగోలు చేస్తుంటారు. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ ఖర్చు చేసిన డబ్బుకు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఏకంగా రూ.39.25 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ యజమాని రూ. 39.25 కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన ముగ్గురు ఆటగాళ్లు.. ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, కావ్య మారన్‌కు పెద్ద తలనొప్పి మొదలైంది. గత ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్స్‌కు చేరుకుంది. అయితే, ఫైనల్‌లో కావ్య మారన్ జట్టు ఓడిపోయింది. అయితే, హైదరాబాద్ జట్టు ప్రదర్శనతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. అదే సమయంలో ప్రత్యర్థి జట్ల మనస్సుల్లోనూ ఓ భయాన్ని కలిగించింది. ఇటువంటి పరిస్థితిలో, కొత్త సీజన్‌లో కూడా ఈ జట్టు నుంచి ఇలాంటి ప్రదర్శనను ఆశించారు. కానీ, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ తప్ప, మిగతా మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలమైంది. దీనికి ప్రధాన కారణం జట్టు బ్యాటింగ్ లైనప్. అంచనాలు అందుకోవడంతో ఈ ముగ్గురు ఆటగాళ్లు విఫలమయ్యారు. ఇందులో ముఖ్యంగా కావ్య మారన్ భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసిన ఆ ముగ్గురు ఆటగాళ్ళు ఎక్కువగా నిరాశపరిచారు. ఇందులో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్, భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ ఉన్నారు. గత సీజన్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, హెడ్, అభిషేక్‌లను రూ.28 కోట్లకు రిటైన్ చేసుకుంది. వారిద్దరికీ చెరో రూ.14 కోట్లు ఇవ్వాలని కావ్య మారన్ నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో, మెగా వేలంలో ఇషాన్ కిషన్ పై రూ.11.25 కోట్లు ఖర్చు చేశారు. సీజన్‌లో మొదటి మ్యాచ్ తప్ప ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్స్ వరుసగా విఫలమవుతూనే ఉన్నారు. తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో ఇషాన్ 106 పరుగుల తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. హెడ్ 67 పరుగులు చేయగా, అభిషేక్ కూడా త్వరగా 24 పరుగులు చేశాడు. ఆ తరువాత, ముగ్గురు



బ్యాట్స్‌మెన్‌లు తరువాతి 4 మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యారు. తరువాతి 4 ఇన్నింగ్స్‌లలో హెడ్ కేవలం 81 పరుగులు మాత్రమే చేశాడు. అభిషేక్, ఇషాన్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ 4 ఇన్నింగ్స్‌లలో అభిషేక్ 27 పరుగులు చేయగా, ఇషాన్ కేవలం 21 పరుగులు మాత్రమే చేశాడు. ఇటువంటి పరిస్థితిలో కావ్యా మారన్ రూ. 39.25 కోట్లు వృథాగా మారాయని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.

## సొంత మైదానంలో హైదరాబాద్ ఘోర పరాజయం




ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. ఆతిథ్య జట్టు గుజరాత్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. గుజరాత్ వరుసగా మూడో మ్యాచ్‌లో విజయం సాధించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన 153 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 61 పరుగులతో అజేయంగా నిలిచాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 35 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వాషింగ్టన్ సుందర్ 49 పరుగులు చేశాడు. మహ్మద్ షమీ 2 వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశాడు. గుజరాత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. హైదరాబాద్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి (31 పరుగులు) మరియు హెన్రిచ్ క్లాసెన్ (27 పరుగులు) ఏకైక యాభై భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మహ్మద్ సిరాజ్ 4 వికెట్లు పడగొట్టాడు. ప్రముఖ్ కృష్ణ, సాయి కిషోర్ చెరో 2 వికెట్లు తీశారు. గుజరాత్ టైటాన్స్: శుభమన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్, షారుక్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సాయి కిషోర్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ. సన్‌రైజర్స్ హైదరాబాద్: పాట్ కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, కమిందు మెండిస్, జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కత్, మహమ్మద్ షమీ.



## గుజరాత్ హ్యాట్రిక్

సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను గుజరాత్ జెయింట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ట్రివిస్ హెడ్‌లను త్వరగా పెవీలియన్‌కు చేర్చడంలో సఫలమైన సిరాజ్.. ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకున్న అంకిత్ వర్మతోపాటు సిమ్రన్‌జీత్‌లను ఔట్ చేశాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులకే పరిమితమైంది. అనంతరం గుజరాత్ జట్టు 16.4ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసి విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(61నాటౌట్), సుందర్(49), రూథర్డ్‌ఫోర్డ్ (35నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. తొలుత గుజరాత్ బౌలర్లు సిరాజ్‌కి తోడు ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులు చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోరు. హెన్రిచ్ క్లాసెన్ 27, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 22 నాటౌట్ (9 బంతుల్లో), అనికేత్ వర్మ 18, ఇషాన్ కిషన్ 17 పరుగులు చేశారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18) మరోసారి విఫలం కాగా... లోయరార్డర్‌లో వచ్చిన కమిందు మెండిస్ 1 పరుగుకే వెనుదిరిగాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4 వికెట్లతో రాణించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

## ప్లే ఆఫ్స్ రేసు నుంచి హైదరాబాద్ ఔట్?

పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా ఓటముల పరంపర కొనసాగుతోంది. గుజరాత్ పై హైదరాబాద్ టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. దీని కారణంగా హైదరాబాద్ జట్టు 152 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ సీజన్‌లో వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కొంది. దీని కారణంగా హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో పదో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, గుజరాత్ జట్టు నాల్గవ మ్యాచ్‌లో మూడవ విజయాన్ని నమోదు చేసింది. ఆరు పాయింట్లతో జట్టు మూడవ స్థానం నుంచి రెండవ స్థానానికి చేరుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి చెప్పాలంటే, తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోరు సాధించడం ద్వారా అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, ఆ తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో హైదరాబాద్ జట్టు 200 పరుగులు కూడా చేయలేకపోయింది. బ్యాటింగ్ వైఫల్యం కారణంగా హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు హైదరాబాద్ జట్టు విజయం వైపు పయనించకపోతే, గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన ఈ జట్టు త్వరలోనే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ఛాన్స్ ఉంది.



## ముగింపు దశకు ధోనీ క్రికెట్ కెరీర్



టీమిండియా మాజీ సారథి ఎంఎస్ ధోనీపై ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హెడెన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ధోనీ పనైపోయిందని, ఇప్పటికైనా అతడు ఈ వాషయాన్ని గనించాలని హితవు పలికాడు. చెన్నై, ఢిల్లీ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా కామెంట్రీ బాక్స్‌లో కూర్చున్న హెడెన్.. 'ఈ సీజన్‌లో ధోనీ జట్టును విజయతీరాలకు చేర్చడంలో విఫలమవుతున్నాడని, ధోనీ క్రికెట్ కెరీర్ ముగింపు దశకు చేరుకుందని, సిక్సర్తో 30 పరుగులు చేసిఅజేయంగా నిలిచాడు. నెమ్మదిగా బ్యాటింగ్ చేసినందుకు హెడెన్ ఎంఎస్ ధోనిని విమర్శించాడు. రన్ రేట్ వేగంగా పెరుగుతున్నప్పటికీ ఎంఎస్ ధోనీ, విజయ్ శంకర్ వేగంగా స్కోరు చేయలేకపోయారని చెప్పాడు. ధోనీ ఇప్పుడు క్రికెట్ వదిలి కామెంటరీబాక్స్ వద్దకు వచ్చి అతనితో కూర్చోవాలని సెటైర్ విసిరాడు. ఇప్పటికే లేట్ అయిందని, త్వరగా వచ్చేయ్ అంటూ హెడెన్ మాట్లాడాడు. రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ తర్వాత కూడా ధోనిపై ఇలాంటి వ్యాఖ్యలే చేయడం గమనార్హం.

## ముంబయి ఇండియన్స్‌కు గుడ్ న్యూస్..

ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకి గుడ్ న్యూస్. ఆ ఫ్రాంచైజీ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా జట్టుతో కలిశాడు. సోమవారం బెంగళూరుతో జరిగే మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడని ముంబయి హెడ్ కోచ్ మహేల జయవర్ధెనె వెల్లడించాడు. 'ఆర్సీబీతో మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడు. ఆదివారం ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొన్నాడు. శనివారం రాత్రి జట్టుతో కలిశాడు' అని జయవర్ధెనె పేర్కొన్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచులు ఆడిన ముంబయి కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే మిగతా 10 మ్యాచుల్లో కనీసం 8 విజయాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ముంబయి పేస్ బౌలింగ్‌ను కెప్టెన్ హార్దిక్ పాండ్యతోపాటు బౌల్ట్, దీపక్ చాహర్ నడిపిస్తున్నారు. ఆసీస్‌తో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్ సందర్భంగా బుమ్రా గాయపడ్డ సంగతి తెలిసిందే.



## మేమిద్దరం ఒకేదానికి కట్టుబడి ఉంటాం



ఐపిఎల్ 2025లో భాగంగా సోమంవారం ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఈ హైప్రొఫైల్ క్లాష్ కోసం క్రికెట్ అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మతో తనకు న్న అనుబంధం గురించి మాట్లాడాడు విరాట్ కోహ్లీ. గత 15 ఏళ్లుగా తమ మధ్య ఉన్న స్నేహబంధం, అనుభవాలు, పరస్పర గౌరవం గురిం చి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. 'ఎక్కువ కాలంగా ఒకరితో పాటు కలిసిఆడుతున్నప్పుడు, ఆటపైమనకున్న అవగాహనను ఒకరితో మరొకరు పంచుకుంటూ, నేర్చుకుంటూ ఉంటాం. పైగా ఒకే సమయంలో కెరీర్‌లో ఎదుగుతున్నప్పుడు, ఇలాంటి అనుబంధం చాలా స హజంగా ఏర్పడుతుంది. ఆ సమయంలో ఎన్నో సందేహాలు, ప్రశ్నలు మనం కలిసిచర్చించుకుంటాం. జట్టు నాయకత్వం వహించే విషయం లో మేము చాలా దగ్గరగా కలిసిపని చేశాం. ఎప్పుడూ ఆలోచనలు చ ర్చించేవాళ్లం. మేమిద్దరం ఎక్కువగా ఒకేదానికి కట్టుబడి ఉండేవాళ్లం. కలిసి ఉండేవాళ్లం. దాంతో ఇద్దరి మధ్య నమ్మకం ఏర్పడింది. అదే జట్టు కోసం మరింత పనిచేయాలనే స్ఫూర్తినిచ్చింది' అని అన్నాడు విరాట్.


జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సల్మాన్ సినిమా పరిస్థితి ఎంత ఘోరమంటే?



బాలీవుడ్ ఆల్ టైం టాప్ స్టార్లలో సల్మాన్ ఖాన్ ఒకడు. ఒకప్పుడు ఆయన సినిమాలకు యావరేజ్ టాక్ వస్తే చాలు.. వందల కోట్ల వసూళ్లు వచ్చేసేవి. కానీ ఎప్పుడూ రోజులు ఒకేలా ఉండవు. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే బిగ్గెస్ట్ స్టార్‌గా ఎదిగిన ఆమిర్ ఖాన్ సైతం 'లాల్ సింగ్ చడ్డా'తో ఎంత దారుణమైన పరిస్థితి ఎదుర్కొన్నాడో తెలిసిందే. సల్మాన్ పరిస్థితి కూడా ఇప్పుడు ఇంతే దయనీయంగా తయారైంది. గత కొన్నేళ్లుగా ఎదురవుతున్న వరుస పరాజయాల నుంచి 'సికందర్' మూవీతో బయటపడతాడనుకుంటే.. ఇంకా కిందికి పడిపోయాడు కండల వీరుడు. సౌత్ సీనియర్ డైరెక్టర్ మురుగదాస్ రూపొందించిన చిత్రం.. సల్మాన్ కెరీర్లోనే అత్యంత పేలవమైన చిత్రాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది. తొలి రెండు మూడు రోజుల్లో ఓపెనింగ్స్ వరకు పర్వాలేదనిపించిన ఈ చిత్రం ఆ తర్వాత బాక్సాఫీస్ దగ్గర చతికిలపడింది. ఆరో రోజైన శుక్రవారం ఈ చిత్రానికి దేశవ్యాప్తంగా కేవలం రూ.3 కోట్ల నెట్ వసూళ్లు వచ్చాయి. ఇండియాలో ఈ సినిమా ఓవరాల్ ఆక్యుపెన్సీ కేవలం 6 శాతం కావడం గమనార్హం. సల్మాన్ సినిమాకు ఆరో రోజు ఇంత దారుణమైన ఆక్యుపెన్సీ రావడం అంటే పెద్ద షాక్ అనే చెప్పాలి. ఒకప్పుడు సల్మాన్ మూవీకి రెండు మూడు రోజుల్లోనే వంద కోట్ల వసూళ్లు వచ్చేసేవి. కానీ వారం అవుతున్నా ఈ చిత్రం ఆ మార్కును అందుకోవడానికి కష్టపడుతోంది. రెండో వీకెండ్లో ఈ సినిమాను ప్రేక్షకులు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఆదివారంతో థియేట్రికల్ రన్ ముగిసిపోయినట్లే. ఈ చిత్రానికి సల్మాన్ రూ.120 కోట్ల పారితోషకం తీసుకున్నాడట. థియేటర్ల నుంచి కనీసం తన రెమ్యూనరేషన్ కూడా వెనక్కి రాని పరిస్థితి. నాన్ థియేట్రికల్ రైట్స్‌తోనే నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలా కొంత సేఫ్ అవుతున్నాడు. కానీ సినిమాను కొన్ని బయ్యర్లు మాత్రం మునిగినట్లే.

# భైరవం మంచి ఛాన్సులు వదిలేసుకుంది



అల్లుడు అదుర్స్ తర్వాత హిందీ ఛత్రపతి కోసం మూడేళ్లు టాలీవుడ్ కు దూరమైపోయిన బెల్లంకొండ సాయిశ్రీనివాస్ ఇప్పుడు ప్రభాస్ రేంజ్ లో వేగంగా సినిమాలు చేస్తున్నాడు. సింగల్ టైం మల్టీపుల్ మూవీస్ సూత్రాన్ని పాటిస్తూ స్పీడ్ పెంచాడు. వీటిలో ముందు వరసలో ఉన్నది భైరవం. తమిళ సూపర్ హిట్ గరుడన్ రీమేక్ గా రూపొందిన ఈ విలేజ్ డ్రామాకు సంబంధించిన టీజర్, లిరికల్ వీడియోస్ వచ్చి వారాలు, నెలలు గడిచిపోయాయి. వాస్తవానికి సంక్రాంతికి అనుకున్నారు. కానీ పోటీ వల్ల తప్పుకున్నారు. తీరా చూస్తే ఇప్పుడు ఫిబ్రవరి, మార్చి అయిపోయి ఏప్రిల్ కూడా వచ్చేసింది. కానీ భైరవం అప్డేట్ లేదు. ఇంకొంత భాగం మాత్రమే పెండింగ్ ఉందని, టైసన్ నాయుడు కోసం సాయిశ్రీనివాస్ చిన్న బ్రేక్ తీసుకోవడం వల్ల భైరవం వెయిట్ చేయాల్సి వస్తోందని ఇన్ సైడ్ టాక్. నారా రోహిత్, మంచు మనోజ్ లు ఇతర ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ద్వారా దర్శకుడు శంకర్ కూతురు అదితి శంకర్ తెలుగు తెరకు హీరోయిన్ గా పరిచయమవుతోంది. ఓ వెన్నెల సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హుషారుగా ఆడిపాడి జనాల దృష్టిలో పడింది. కన్నప్పతో పాటుగా ఏప్రిల్ 25 రావొచ్చనే లీక్ గతంలో వచ్చింది. కానీ మంచు విష్ణు పోస్ట్ ప్రొడక్షన్ వల్ల వాయిదా వేసుకున్నాడు. అలాంటప్పుడు భైరవం ఈ ఛాన్స్ వాడుకుని ఉండాల్సింది. అనుష్క ఘాటీ తప్పుకోవడం లాంటి అడ్వాంటేజ్ ని సైతం భైరవం ఉపయోగించుకోలేదు. ఇప్పుడు మేకి వెళ్ళిపోవాలి. 9న హరిహర వీరమల్లు ఉంది. చూస్తుంటే ఇది రావడం అనుమానంగానే ఉందని ట్రేడ్ రిపోర్ట్. అదే కనక జరిగితే ఆ స్లాట్ ని తీసుకునేందుకు భైరవం సిద్ధంగా ఉందని సమాచారం. పబ్లిసిటీ ఆపేసి రోజులు గడుస్తున్నాయి. బాక్సాఫీస్ దగ్గర సరైన మాస్ సినిమా లేని గ్యాప్ ని చేతులారా వదులుకున్నట్టు అయ్యింది. బలమైన కంబ్యాక్ గా ఈ సినిమా నిలుస్తుందని సాయిశ్రీనివాస్ చాలా నమ్మకంగా ఉన్నాడు. నాంది ఫేమ్ విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన భైరవంకు శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు.

# కటవుట్ రికార్డు తాపత్రయం...

## ప్రమాదం తప్పిన అభిమానం



కలెక్షన్ల కోసం పోటీ పడే స్టార్ హీరోల అభిమానులను చూశాం కానీ ఇప్పుడీ ట్రెండ్ కటవుట్లకూ పాకింది. తమదే రికార్డుగా మిగిలిపోవాలనే తాపత్రయం వేరే రాష్ట్రాలకు అంటుకుంది. ఇటీవలే గేమ్ ఛేంజర్ విడుదల సమయంలో 256 అడుగుల కటవుట్ ని విజయవాడలో ఏర్పాటు చేయడం సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఇండియాలోనే అత్యంత పొడవైనదిగా కొత్త మైలురాయి నమోదు చేసుకుంది. అంతకు ముందు సలార్ (236), కెజిఎఫ్ 2 (216), ఎన్జికె (215), విశ్వాసం (185) తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. సరే లేనిది మాకేనా అని అజిత్ ఫ్యాన్స్ అనుకున్నారేమో వెంటనే గుడ్ బ్యాడ్ అగ్లీ కోసం రెడీ అయిపోయారు. ఏకంగా 285 అడుగుల కటవుట్ ని రెడీ చేసి తమిళనాడు తెంకాశిలోని ఒక థియేటర్ కు ప్రతిష్టించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మెటల్ ఫెన్సింగ్ తో గ్రిల్స్ ఏర్పాటు చేసి ఒక్కో భాగాన్ని పెడుతూ వెళ్లారు. అజిత్ తల సెట్ అయిన కాసేపటి తర్వాత క్రమంగా అది కూలిపోయే దిశగా ఉండటం గమనించిన జనం వెంటనే అప్రమత్తం కావడంతో అక్కడి నుంచి తప్పుకున్నారు. చూస్తుండగానే మొత్తం హోలు బయటి ప్రాంగణంలో కూలిపోయింది. అదృష్టవశాత్తు ఎవరికి గాయాలు కావడం కానీ, ప్రాణాలు పోవడం కాని జరగలేదు. ఆ సమయంలో పైన ఎవరూ లేకపోవడం పెద్ద గండాన్ని తప్పించింది.



# ఇలాంటి క్లైమాక్స్

## ఇప్పటి దాకా ఎక్కడా రాలేదు

నందమూరి కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి మీద ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. అమిగోస్, డెవిల్ సినిమాలు నిరాశపరిచాక.. బాగా టైం తీసుకుని ఈ మూవీ చేశాడు ఈ నందమూరి హీరో. కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి రూపొందించిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కొన్ని వారాల ముందు వరకు ఈ సినిమాకు పెద్దగా బజ్ లేదు కానీ.. టీజర్ రిలీజయ్యాక ఒక్కసారిగా హైప్ వచ్చింది. ఇప్పుడు మంచి అంచనాల మధ్య సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కళ్యాణ్ రామ్.. ఇంకా హైప్ పెంచే స్టేట్మెంట్ ఇచ్చాడు.ఇందులో 20 నిమిషాల పాటు సాగే క్లైమాక్స్ అద్భుతంగా ఉంటుందని.. ఇప్పటిదాకా తెలుగు సినిమాల్లో ఇలాంటి క్లైమాక్స్ రాలేదని అతను ఘంటాపథంగా చెప్పాడు. అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో మేజర్ హైలైట్ ఏంటి యాంకర్ సుమ అడగ్గా.. ఇప్పుడీ మాట చెప్పొచ్చో లేదో.. ఈ స్టేట్మెంట్ ఇస్తే ఓవర్ కాన్ఫిడెన్స్ అనుకుంటారో ఏమో తెలియదు. కానీ సినిమాలో చివరి 20 నిమిషాలు హైలైట్‌గా ఉంటుంది. ఇలాంటి క్లైమాక్స్ మన ఇండస్ట్రీలో ఇంత వరకు రాలేదని కచ్చితంగా చెప్పగలను. ఇలాంటి సన్నివేశాలు మీరు ఇప్పటిదాకా చూసి ఉండరు. క్లైమాక్స్ చూశాక ప్రేక్షకులు కదిలిపోతారు. తల్లిని ప్రేమించే ప్రతి ఒక్కరి కళ్లల్లో నీళ్లు తిరుగుతాయి. నేను ఇంత వరకు ఇలాంటి కథ చేయలేదు అని కళ్యాణ్ రామ్ తెలిపాడు. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ తల్లి పాత్రలో విజయశాంతి నటించిన సంగతి తెలిసిందే. ఆమెది పోలీసాఫీసర్ పాత్ర. కొడుకు చట్టానికి వ్యతిరేకంగా పని చేస్తుంటే.. అతణ్ని పట్టుకోవడానికి ప్రయత్నించే పాత్ర తనది. ఈ కాన్ఫ్లిక్ట్ పాయింటే సినిమాలో హైలైట్‌గా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ సరసన బాలీవుడ్ భామ సయీ మంజ్రేకర్ నటించింది.

# పూరి-సేతుపతి సినిమాలో టబు

లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలతో డబుల్ షాక్ తిన్నాడు సీనియర్ డైరెక్టర్ పూరి జగన్నాథ్. ఈ దెబ్బతో ఆయనకు సినిమా చేయడానికి టాలీవుడ్ హీరోలు భయపడే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు ఎంత వైభవం చూసినా సరే.. ప్రస్తుతం ఆయన ఫామ్ చూసి హీరోలు భయపడ్డంలో ఆశ్చర్యమేమీ లేదు. ఈ స్థితిలో పూరి కొత్త స్క్రిప్టులు రెడీ చేసుకుని వేరే ఇండస్ట్రీల హీరోలను కలవడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలోనే తమిళ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ఈ సీనియర్ డైరెక్టర్‌తో సినిమా చేయడానికి ఓకే చెప్పాడు. ఇది తమిళ ఇండస్ట్రీలో చాలామందికి నచ్చకపోయినా సేతుపతి మాత్రం ఈ చిత్రం మీద ధీమాగానే ఉన్నాడు. ఈ చిత్రానికి నిర్మాతలుగా పూరి, చార్మి లే వ్యవహరించనున్నారు. ఇప్పుడు కాస్ట్ అండ్ క్రూ ఎంపిక పనిలో బిజీ అయ్యాడు పూరి. ఈ ప్రాజెక్టుకు ఒక క్రేజీ అడిషన్ తోడైనట్లు తాజా సమాచారం. బహు భాషా చిత్రాలతో దేశం గర్వించదగ్గ నటీమణుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న టబు ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర చేయబోతోంది. టబు మాత్రమే చేయదగ్గ పాత్ర ఇదట. పూరి తన పాత్రను డిజైన్ చేసిన తీరు, కథ నచ్చి ఆమె ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నారు. టబు చేస్తోందంటే ఈ సినిమాకు పాన్ ఇండియా అప్పీల్ వచ్చేసినట్లే. ఇటు సేతుపతి, అటు టబు లాంటి పెర్ఫామర్లు ముఖ్య పాత్రలు పోషిస్తే సినిమాకు వచ్చే క్రేజే వేరుగా ఉంటుంది. ఈ చిత్రంలో సేతుపతి బిచ్చగాడి పాత్రను చేస్తున్నాడట. వ్యవస్థ మీద సెటైర్లతో హార్డ్ హిట్టింగ్‌గా ఈ సినిమా ఉంటుందని సమాచారం. ఈసారి పూరి పూర్తి స్క్రిప్టు రెడీ చేయలేదు. బేసిక్ ఐడియా మాత్రమే ఆయనది. ఇద్దరు కొత్త రచయితలు దాన్ని పకడ్బందీ స్క్రిప్టుగా మార్చారు. వచ్చే నెలలోనే ఈ సినిమా సెట్స్ మీదికి వెళ్లనుందని సమాచారం.



# 8న ముంబైలో ట్రైలర్ లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ అప్‌డేట్‌తో వచ్చారు. ఓదెల2 థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో జరిగే అద్భుతమైన ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ కానుంది. కోర్ టీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమంలో టీమ్ తెలుగు, హిందీ ట్రైలర్‌లను లాంచ్ చేయనుంది. ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో జరిగింది. టీజర్‌ను కుంభమేళాలో లాంచ్ చేశారు. ఇప్పుడు, ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి మేకర్స్ ముంబైని ఎన్నుకున్నారు. ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న ఓదెల 2 ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా నిలుస్తుంది. తమన్నా భాటియా నాగ సాధువుగా అద్భుతంగా నటించి పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోశారు. హెబ్బా పటేల్, వసిష్ట ఎన్ సింహా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.